**17-10-2022** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ ఉన్నతి కోసం పురుషార్థం చేస్తూ ఉండండి, జ్ఞాన రత్నాలను దానం చేసి సదా తమ కళ్యాణమును మరియు ఇతరుల కళ్యాణమును చేసేందుకు నిమిత్తులుగా అవ్వండి"

ప్రశ్న:- ఈశ్వరీయ సేవ చేసేందుకు ఏ గుణము ఉండడము తప్పనిసరి? సేవ చేసే పిల్లల్లో ఏ ఆలోచనలు ఉండకూడదు?

జవాబు:- ఈశ్వరీయ సేవలో స్వభావం చాలా మధురముగా ఉండాలి. క్రోధములోకి వచ్చి ఎవరిపైనైనా కన్నెర్ర చేసినట్లయితే చాలామందికి నష్టం కలుగుతుంది. సర్వీసబుల్ పిల్లల్లో అహంకారము లేక క్రోధము ఏ మాత్రము ఉండకూడదు. ఈ వికారాలే చాలా విఘ్న రూపముగా అవుతాయి. ఇక మాయ ప్రవేశించి చాలామంది పిల్లలను సంశయబుద్ధి కలవారిగా చేస్తుంది. ఈశ్వరీయ సేవ చేయడం కోసం ఉద్యోగాన్ని విడిచి ఈ సేవ చేస్తాను అన్న ఆలోచన రాకూడదు. ఒకవేళ ఉద్యోగం విడిచిపెట్టిన తర్వాత ఈ సేవను కూడా చేయకపోతే భారము పెరుగుతుంది.

గీతము:- ఓం నమఃశివాయ...

ఓంశాంతి. భక్తులు ఓం నమఃశివాయ అని అన్నప్పుడు శివుని లింగమును మరియు శివుని మందిరమును తలచుకుంటారు. నమః అని అంటూ పూజ చేస్తారు. అది భక్తి. మనమైతే శివబాబాను నీవే తల్లివి, తండ్రివి... అని అంటాము. ఇప్పుడు మీరు చిత్రం ఎదురుగా ఇలా అనరు. ఆ శివబాబా మనల్ని చదివిస్తున్నారని మీకు తెలుసు. రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది కదా. ఈ విషయం ప్రపంచానికి తెలియదు. నిరాకారుడైన శివబాబా వచ్చి పాఠశాలలో చదివిస్తారు. ఏం చదివిస్తారు? సహజ రాజయోగము మరియు జ్ఞానము. ఏ విధంగానైతే క్రైస్టుకు సంబంధించిన పుస్తకము ఉంది. క్రైస్టు ఏ జ్ఞానాన్ని అయితే ఇచ్చారో దానిని బైబిల్ గా తయారుచేసారు. ఇక్కడ శివ పురాణము ఉంది కానీ దానిని వేరెవరో తయారుచేసారు. వాస్తవానికి సత్యమైన శివ పురాణము గీత. తండ్రి మీకు అర్థం చేయించారు, మీరు మళ్ళీ ఇతరులకు అర్థం చేయించాలి. శివబాబా ఏం అర్థం చేయించారు? శివుని జన్మ గురించి కూడా వినిపిస్తారు. ఇప్పుడు శివ పురాణము అని గీతను అనాలా? లేక శివ పురాణాన్ని అనాలా? రెండింటినీ అయితే అనరు. భారత్ యొక్క ధర్మశాస్త్రము ఒకటే ఉండాలి. ఎవరైతే ధర్మ స్థాపన చేస్తారో, వారి జీవిత కథను తయారుచేస్తారు. వీరు ఇలా-ఇలా వినిపించారు అని రాస్తారు. క్రైస్టు కూడా జ్ఞానము వినిపించి ఉంటారు, దానినే బైబిల్ గా తయారుచేసారు. ఆ పురాణములో చాలా కథలు ఉన్నాయి. ఇప్పుడు కథను పిల్లలకు వినిపించారు కానీ పార్వతి పేరును రాసారు. పవిత్రత యొక్క ప్రతిజ్ఞను చేయించినట్లుగా అందులోనైతే చూపించలేదు. మన్మనాభవ అన్న పదము శివ పురాణములో ఉండదు. శివ పురాణము పేరు. ఇది శ్రీమత్ భగవద్గీత. భగవంతుడు ఒక్కరేనని నిరూపించాలి. వారి పేరు శివ. ఆ గీత అయితే కృష్ణ పురాణము అవుతుంది. వాస్తవానికి శ్రీకృష్ణుడైతే పతిత-పావనుడు కారు. శివుడు పతిత-పావనుడు. భారత్ యొక్క ధర్మ శాస్త్రము గీత. శివ పురాణాన్ని అయితే అందరూ నమ్మరు. ఇప్పుడు గీత ద్వారా దేవీ-దేవతా ధర్మ స్థాపన జరిగిందని అంటారు. అదైతే శివుడే చేయగలరు. శ్రీకృష్ణుడు కూడా శ్యామము నుండి సుందరంగా అవుతారు. తేడా చాలా ఉంది. పిల్లలకు అర్థం చేయించడం జరుగుతుంది, ఎవరైతే అర్థం చేసుకుంటారో వారి బాధ్యత అలౌకిక కార్యము చేయడము. సంతోషం ఉండాలి. అపారమైన ఖజానా లభిస్తుంది కావున దానం చేయాలి. తండ్రి పరిచయాన్ని ఇవ్వడము చాలా సహజము. భక్తులు భగవంతుడిని స్మృతి చేస్తారు. భగవంతుడు వచ్చి ఫలాన్ని ఇస్తారు. ఏ ఫలము? భగవంతుడు జీవన్ముక్తినే ఇస్తారు. సర్వుల సద్గతిదాత అని శ్రీకృష్ణుడిని అనరు. పరమపిత పరమాత్మనే అంటారు. పరమాత్మ నిరాకారుడని మీకు తెలుసు. శ్రీకృష్ణుడిని పరమాత్మ అని అనలేరు. శ్రీకృష్ణుడు ఆత్మలందరికీ తండ్రి కాలేరు. ఆత్మలందరికీ తండ్రి అని పరమపిత పరమాత్మనే అంటూ ఉంటారు. పిల్లలు మంచి రీతిలో తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. వారిని సర్వవ్యాపి లేక లింగము అని అంటారు. లింగానికి కర్తవ్యం ఏముంటుంది? పరమపిత పరమాత్మకు పతిత-పావనుడు, జ్ఞాన సాగరుడు అని మహిమ ఉంది. ఈ పోస్టర్ ను బయట తగిలించాలి. ఎవరు వచ్చినా సరే చదువగలిగేలా ఉండాలి. మీరు రాధే-కృష్ణులు లేక లక్ష్మీ-నారాయణుల మందిరంలోకి వెళ్ళి అర్థం చేయించండి. మన లక్ష్మీ-నారాయణుల చిత్రం చాలా బాగుంది, దీనిపై అర్థం చేయించాలి. లక్ష్మీ-నారాయణ మందిరంలోని వారు చాలావరకు గీతను తప్పకుండా చదువుతూ ఉంటారు. తమ ఉన్నతి కోసం పురుషార్థం చేయాలి. తండ్రి నుండి ఉన్నతమైన వారసత్వాన్ని పొందే అభిరుచి ఉండాలి. తమ కళ్యాణమును మరియు ఇతరుల కళ్యాణమును చేయాలి. శివబాబా

అయితే అందరి కళ్యాణము చేసేవారు. మీరు కూడా కళ్యాణకారులుగా అవ్వాలి. బాబా అంటారు, నా అకళ్యాణము ఎప్పుడూ జరగదు. రావణుడు అకళ్యాణకారి, ఇది మనుష్యులకు తెలియదు. మీరు వెళ్ళి అర్థం చేయించాలి. మేఘాలను నింపుకొని మళ్ళీ వెళ్ళి వర్షించాలి. ఎంత అభిరుచి ఉండాలి. ఒకవేళ దానం చేయకపోతే, తమ కళ్యాణమును చేసుకోలేదు, అందుకే ఇతరులది చేయలేకపోతున్నారు అని తప్పకుండా అంటారు. సెంటర్లకు మంచి-మంచివారు చాలామంది వస్తారు. కానీ వారు ఇతరుల కళ్యాణము చేయాలి, అది చేయరు. వింటారు, మళ్ళీ వ్యాపారాలలో అలసిపోయి ఇంటికి వెళ్తారు, ఇక సమాప్తము. దానం ఇవ్వకపోతే వారు బ్రాహ్మణులు అయినట్లు కాదు. మనం దేవతలుగా అవ్వాలని బ్రాహ్మణులకు తెలుసు. ప్రతి ఒక్కరు తమ మనసుతో మాట్లాడుకోవాలి. ఒకవేళ ఎవరినైనా దేవతగా చేయకపోతే వారు బ్రాహ్మణులు ఎలా అవుతారు? శివబాబా అంటారు, నేను ఉన్నదే కళ్యాణకారి. మీరు కూడా కళ్యాణకారులుగా అవ్వాలి. ఎవరికైతే ధారణ జరగదో, వారి కోసం స్థూల సేవ ఉంది. ఏ పిల్లల సేవ అయితే జరిగిందో ఆ పిల్లలు ఇక్కడకు వస్తారు. నేను ఎంతమందికి కళ్యాణం చేసానని సర్వీసు సెంటర్లలో పిల్లలు తమను తాము ప్రశ్నించుకోవాలి. రావడము చాలామంది వస్తారు. సేవ చేసేవారు చాలా కొద్దిమంది ఉన్నారు. మిగిలినవారు వ్యాపారాలు మొదలైనవాటిలో నిమగ్నమైపోతారు. కేవలం పవిత్రంగా అవ్వాలి అని భావిస్తారు. కానీ ధనాన్ని కూడా దానం చేయాలి. ఒకవేళ నేను ఎవరి కళ్యాణము చేయకపోతే ఏం పదవిని పొందుతాను అని తమను తాము ప్రశ్నించుకోవాలి. చాలామంది కుమార్తెలు కళ్యాణము చేసి పండాలుగా అయి వస్తారు, వారిలో కూడా నంబరువారుగా ఉన్నారు. కొందరిని ఫస్ట్ క్లాసులో, కొందరిని సెకండ్ క్లాసులో, కొందరిని థర్డ్ క్లాసులో పెడతారు. కావున మీ కళ్యాణము చేసుకోవాలి. ఎవరైతే తమ కళ్యాణము చేసుకోలేదో, వారు ఏం పదవిని పొందుతారు! చాలా సెంటర్లు ఎలా ఉన్నాయంటే, అక్కడున్నవారిలో చాలామంది పిల్లలు సేవ చేయరు. వెళ్ళి దానం చేసేంతటి శక్తి లేదు. ఉదయం మందిరాలకు చాలామంది వెళ్తారు. దేవతా ధర్మం వారు ఎవరు అని వెళ్ళి వెతకవలసి ఉంటుంది.

ఇప్పుడు తండ్రి అంటారు, నేను ఈ తనువులోకి వచ్చాను. అక్కడైతే ఆత్మ వెళ్ళి చిన్న శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూతము నీడ వలె వస్తుంది. ఇది కూడా విచిత్రము. అది ఎలా తిరుగుతూ-తిరుగుతూ ఉంటుంది, దాని గురించి ఎవరు కూర్చొని తెలుసుకుంటారు! డ్రామాలో ఆత్మకు శరీరం లభించని కారణంగా భ్రమిస్తుంది. ఛాయా రూపాన్ని తీసుకుంటుంది. నీడ వలె ఉంటుంది. భూతాలకు నీడ ఉండదు. అవి వస్తాయి, మాయమవుతాయి. ఈ విషయాలలోకి మనం వెళ్ళకూడదు. అసలు అవసరమే లేదు. ఈ విషయాలను పరిశోధనలోకి వెళ్తే శివబాబాను మర్చిపోతారు. నిరాకారుడైన తండ్రిని స్మృతి చేయండి అని బాబా ఆజ్ఞ ఉంది. తమ మరియు ఇతరుల దేహాలను మర్చిపోవాలి. అందరికీ ప్రియమైనవారు శివబాబా. తండ్రి అంటారు, ఇంకే విషయంలోకి వెళ్ళకుండా తండ్రిని స్మృతి చేయండి. ఇదే స్మృతి యాత్ర. మన్మనాభవ యొక్క అర్థం కూడా ఇదే. శ్రీకృష్ణుడైతే ఈ విధంగా అనలేరు. శ్రీకృష్ణుడిని గైడ్ అని అనరు. నిరాకారుడే గైడ్ గా అయి ఆత్మలందరినీ దోమల గుంపు వలె తీసుకువెళ్తారు. శ్రీకృష్ణుడు ఆత్మలకు గైడ్ గా కాలేరు. వారు పునర్జన్మలలోకి వెళ్ళాలి. కనుక తండ్రి పరిచయాన్ని అందరికీ ఇవ్వాలి. భక్తులకు భగవంతుడు ఒక్కరే. ఆ తండ్రి అంటారు, నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. పిల్లలకు సేవ పట్ల అభిరుచి ఉండాలి.

మురళి వినేందుకు పిల్లలు మధుబన్ కు వస్తారు, మరి వినిపించేవారు తప్పకుండా కావాలి. బాబా ఎక్కడికి వెళ్ళినా సరే సేవనే చేస్తారు. సేవ పట్ల అభిరుచి ఉంటుంది. పిల్లలు స్మృతి చేస్తారు. వారు సమ్ముఖంలో మురళిని విని సంతోషిస్తారు. పది కార్యాలు ఒకేసారి సిద్ధిస్తాయి. పెద్ద-పెద్ద సభలలోకి తండ్రి వెళ్ళలేరు. అది పిల్లల పని. పిల్లలతోనే ప్రశ్నోత్తరాలు జరుపుతారు. సన్యాసులు మొదలైనవారైతే అసలు తండ్రి ముందుకు రానే రారు. వారికి గౌరవం కావాలి. తండ్రి పాత్ర అద్భుతమైనది. ఏదైతే గతించిందో అది డ్రామా. ముందు ముందు చాలామంది పిల్లలు కలుసుకునేందుకు వస్తారు. మొదట పిల్లలు అర్థం చేయించవలసి ఉంటుంది. గోప-గోపికలే ఇంటింటికి పరిచయాన్ని ఇవ్వాలి. మాకు తెలియలేదు అని ఎవ్వరూ ఫిర్యాదు చేయకూడదు, అలా మిగిలి ఉండిపోకూడదు. ఈ సమాచారాన్ని ఇచ్చేందుకు రాజా-రాణి అయితే ఎవరూ లేరు. కొత్త కళ వెలువడినప్పుడు దానిని గవర్నమెంటుకు చూపించి వృద్ధి చేయిస్తారు. ఇక్కడైతే ప్రజలపై ప్రజా రాజ్యముంది. ఆహ్వానము పిల్లలే ఇవ్వాలి. దీని కోసం చిత్రాలు మొదలైనవాటిని ముద్రిస్తూ ఉంటారు. ఈ చిత్రాలు బయటకు కూడా వెళ్తాయి. పిల్లలు శ్రమించాలి. ఎవరికి ఏ భాష తెలుసో, వారు వెళ్ళి ఆ భాషలో అర్థం చేయించాలి. అనేక భాషలు ఉన్నాయి. బాబా సలహానిస్తారు - పూణె మరియు బెంగుళూరు వైపు సేవను బాగా పెంచండి. అందరికీ తెలియాలి, అన్ని భాషలలోనూ కరపత్రాలను ముద్రించాలి. అనంతమైన బుద్ధి కావాలి. అలాగని బాబా, ఉద్యోగం వదిలివేయాలా అని కూడా కాదు. ఉద్యోగం వదిలిన తర్వాత మళ్ళీ ఈ సేవను కూడా చేయలేకపోతే భారం పెరుగుతుంది. ఇందులో స్వభావం చాలా మధురమైనది కావాలి. క్రోధం చాలామందిలో ఉంది. కన్నెర్ర చేస్తారు,

అప్పుడు రిపోర్టు వస్తుంది. మా మాట వినడం లేదు అని మంచి-మంచి పిల్లలు రాస్తారు. ఈ మాట రాకూడదు. పిల్లల్లో దేహ అహంకారము లేక క్రోధము ఉంటే చాలామందికి నష్టం కలిగిస్తారు. తండ్రికి పిల్లలపై ఎంత ధ్యానముంటుంది. పిల్లలందరిపైనా దృష్టిని ఉంచవలసి ఉంటుంది. మమ్మా ఒక కుమారి, అయినా కూడా తల్లిగా పిలవబడేవారు, వారికి ఆ చింత ఉండేది. జ్ఞానములో కూడా అక్కడక్కడా మాయ ప్రవేశిస్తుంది. అప్పుడు చాలామంది సంశయబుద్ధి కలవారిగా కూడా అవుతారు. అడుగడుగునా ఎన్ని విఘ్నాలు వస్తాయి. ఈ రోజు బిడ్డగా ఉంటారు, రేపు మారిపోతారు. వికారాల గురించి ఎన్ని గొడవలు జరుగుతాయి. ఈ సంస్థను ఎందుకు నిందిస్తారు అని చాలామంది అడుగుతారు. శాస్త్రాలలో శ్రీకృష్ణుడిని ఎంతగా నిందించారు - ఈ విషయం వారు అర్థం చేసుకోరు కదా. ఫలానావారిని ఎత్తుకుపోయారు, ఇది జరిగింది అని అంటారు. శ్రీకృష్ణుడు అలా చేయలేరు. ఇక్కడ కూడా ఎత్తుకుపోయారు అని కళంకం మోపుతారు, ఇళ్ళు-వాకిళ్ళను వదిలేలా చేస్తారు అని అంటారు. ఎందుకు వదిలేలా చేస్తారు? అది ఎవ్వరికీ తెలియదు. అర్థం చేయించనంతవరకు వారికి తెలియదు. విఘ్నాలు ఎందుకు వస్తాయి? ముఖ్యమైనది కామ వికారము, దీనిపై పిల్లలైన మీరు విజయం పొందుతారు.

వీరు అద్భుతమైన తండ్రి. బ్రహ్మ ద్వారానే బ్రాహ్మణులు రచించబడతారు. మొట్టమొదట శివబాబా పరిచయాన్ని ఇవ్వాలి. వారి నుండి వారసత్వం లభించనున్నది. మాయ ఎటువంటిదంటే భాగ్యంలో లేకపోతే మర్చిపోతారు, మాయ విఘ్నాలు ఎన్ని కలుగుతాయి. ధారణ జరగదు. ఇది కూడా విఘ్నమే కదా, ఇంతటి సహజమైన సేవను ఎందుకు చేయలేరు. భగవంతుడైన తండ్రి వారే. ఆ అల్లాను స్మృతి చేయండి. భగవానువాచ, నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే నా నుండి వారసత్వం లభిస్తుంది. భక్తులు ఓ గాడ్ ఫాదర్, అని అంటారు కదా. కావున తండ్రి నుండి వారసత్వం లభిస్తుంది. సేవ పట్ల ఎంతో కొంత అభిరుచి ఉండాలి. లేదంటే ఉన్నత పదవిని పొందలేరు. సేవ అయితే చాలా ఉంది. గందరగోళము చాలా ఉంది. తండ్రి పేరు కూడా మాయమైపోయింది. జ్ఞానము కూడా మాయమైపోయింది. కావున పరిచయాన్ని ఇవ్వవలసి ఉంటుంది. మనకు తండ్రి యొక్క ఆజ్ఞ లభించింది. ఆహ్వానము ఇవ్వాలి. ఇందులో ఎవరూ క్రోధం చేయరు. సేవ కోసమే పోస్టర్లు ముద్రించబడ్డాయి, అంతేకానీ అట్టే పెట్టుకునేందుకు కాదు. శివాయ నమః అన్న పదం చాలా బాగుంటుంది. అందులో శివబాబా యొక్క పూర్తి పరిచయం ఉంది. నిరాకారుడైన శివబాబా వచ్చారు, తప్పకుండా వారసత్వాన్ని ఇచ్చారు. వారు వచ్చి పతిత ప్రపంచాన్ని పావనంగా చేసారు. ఇలా-ఇలా మీకు మీరు ఆలోచించుకుని ఆ తర్వాత వెళ్ళి ఎవరికైనా అర్థం చేయించవలసి ఉంటుంది. శివుని మందిరాలు కూడా చాలా ఉన్నాయి, గుప్త వేషంలో వెళ్ళి ఈ శివుడు ఎవరు అన్నది చెప్పాలి. శివబాబాను నిరాకార పరమాత్మ అని అంటారు. వారు ఏం చేసారని ఇన్ని మందిరాలను నిర్మించారు. వెళ్ళి ఇలా యుక్తిగా అర్థం చేయించాలి. ఇప్పుడు వారు అర్థం చేసుకోవచ్చు, అర్థం చేసుకోకపోవచ్చు కానీ ఎవరో మాకు అర్థం చేయించారని అంతిమంలో గుర్తుకొస్తుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తమ కళ్యాణం చేసుకునేందుకు సేవ పట్ల చాలా-చాలా అభిరుచి ఉంచాలి. అలసిపోయి కూర్చుండిపోకూడదు, మనుష్యులను దేవతలుగా తయారుచేసే సేవను తప్పకుండా చేయాలి.

2. ఎవరైనా రిపోర్టు చేసే విధంగా లేక తల్లి-తండ్రులకు చింత కలిగించే విధంగా ఏ కర్మ చేయకూడదు, ఎట్టి పరిస్థితిలోనూ విఘ్న రూపంగా అవ్వకూడదు.

వరదానము:- మర్యాద అనే రేఖ లోపల సదా ఛత్రఛాయను అనుభూతి చేసే మాయాజీత్ విజయీ భవ

తండ్రి స్మృతియే ఛత్రఛాయ, ఎంతగా స్మృతిలో ఉంటారో, అంతగా తోడు యొక్క అనుభవమవుతుంది. ఛత్రఛాయలో ఉండడము అనగా సదా సురక్షితంగా ఉండడము. ఎవరైనా సంకల్ప మాత్రముగానైనా ఛత్రఛాయ నుండి బయటకు వస్తే, వారిపై మాయ యొక్క దాడి జరుగుతుంది. ఛత్రఛాయ కింద, మర్యాద యొక్క రేఖ లోపల ఉండడముతో ఎవరికీ లోపలికి వచ్చే ధైర్యం ఉండదు. కానీ ఒకవేళ రేఖ నుండి బయట వస్తే మాయ చాలా తెలివైనది, అందుకే తోడు యొక్క అనుభవంతో మాయాజీతులుగా అవ్వండి.

స్లోగన్:- అశరీరిగా అయ్యే అభ్యాసమే సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకురావడానికి ఆధారము.